

భూదాన్‌పోచంపల్లి ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

## బీఆర్ఎస్‌లో చేరికలు

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 9 : మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లికి చెందిన 12 మంది బీజేపీ నాయకులు మాజీ సర్పంచ్ గోదాసు జంగయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు జనార్దన్, భారతీయ యువ మోర్చా మండలాధ్యక్షుడు రావుల యాదగిరి, యువ మోర్చా నాయకులు కొమ్ము రవి, క్రాంతికుమార్, మీసాల శ్రీకాంత్, జక్కి సాంబయ్య, బొడ్డు శ్రీకాంత్, దుబ్బాక శేఖర్, బొడ్డు సాయి, మీసాల బాలయ్య, నూనె అనిల్‌కుమార్, జక్కి కృష్ణ ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిప్రోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# యోగానందుడి ఆలయంలో మంత్రి, ఎమ్మెల్యే పూజలు

అర్వపల్లి, నవంబర్ 9 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అర్వపల్లి యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, సునీత దంపతులు, తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నామినేషన్‌కు ముందు మంత్రి, ఎమ్మెల్యే బీ ఫామ్‌లను యోగానందుడి పాదాల చెంత ఉంచి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై మంత్రి, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ మంత్రి, ఎమ్మెల్యేను శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగానందుడి ఆశీస్సులతో రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సమాచార శాఖ మాజీ కమిషనర్ కట్ట శేఖర్‌రెడ్డి, తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతీసతీశ్, ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్య యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగేంధర్‌రావు, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మాశ్రీనివాస్, ఉప సర్పంచ్ ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి నరేశ్, గ్రంథాలయ చైర్మన్ పి.యుగేంధర్, నాయకులు కాసా వెంకటేశ్వర్‌రావు, బొడ్డు రామలింగయ్య, దావుల లింగయ్య, మామిడాల రాజలింగం, ప్రభు, వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అర్వపల్లి : యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పూజలు చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి సునీత దంపతులు, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



ఆత్మకూరు(ఎం) పల్లెర్లలో కాంగ్రెస్ నాయకుడు సంగపాక బుచ్చయ్యను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఆ పార్టీ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

ఆత్మకూరు(ఎం), నవంబర్ 9 : మండలంలోని పల్లెర్లలో గురువారం కాంగ్రెస్ పార్టీకి చెందిన సంగపాక బుచ్చయ్యతో పాటు మరో 10 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ కొరె భిక్షపతి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సామ నరేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఐలయ్య, మల్లయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

## అక్రమంగా డబ్బు, మద్యం తరలిస్తే చర్యలు

- ఎస్ఐ నరేశ్

నూతనకల్, నవంబర్ 9 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్రమంగా మద్యం, డబ్బులు తరలిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ చలిగంటి నరేశ్ అన్నారు. గురువారం మండలంలోని ఎర్రపహాడ్, దిర్శనపల్లి శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌లను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అరవింద్ కుమార్, మల్లయ్య, లక్ష్మణ్, విజయ్, తిరుపతి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆలేరు సభ అట్టర్ ప్లాప్

- సభ ప్రారంభంలోనే వెనుదిరిగిన జనం



సభలో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

యాదగిరిగుట్ట, నవంబర్ 9 : కాంగ్రెస్ ఆలేరు సభ ప్రజలు లేక వెలవెలబోయింది. సభకు జనం ఆదరణ కరువైంది. సభ ప్రారంభంలోనే జనం వెనుదిరిగారు. ముఖ్య అతిథి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రసంగం సమయంలోనే సభ ఖాళీ అయ్యింది. మొత్తంమీద గురువారం కాంగ్రెస్ చేపట్టిన ఆలేరు బహిరంగ సభ అట్టర్ ప్లాప్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్య నామినేషన్ దాఖలు అనంతరం భారీ సభను ఆలేరు సాయిబాబా దేవాలయం పక్కనే గల 2 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేశారు. అభ్యర్థి అయిలయ్య ప్రసంగంలోనూ పలు తప్పిదాలు దొర్లాయి. అలాగే సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రసంగిస్తున్న సమయంలో అయిలయ్య సోదరుడు బీర్ల శంకర్ అడ్డుకునే ప్రయత్నం చేశాడు. మరోవైపు సభకు హాజరు అవుతారనుకున్న రాజాపేట కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు అంబబాయ్ సభకు వెళ్లకుండా నేరుగా ఎన్‌డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ విషయం కాంగ్రెస్ అభ్యర్థికి తెలువకపోవడం గమనార్హం. నియోజక వర్గంలోని 8 మండలాల్లో జన సమీకరణకు కాంగ్రెస్ భారీ ఏర్పాట్లు చేసింది. ఒక్కో గ్రామానికి ఒకటి నుంచి 2 డీసీఎంలు ఏర్పాటు చేయగా ఒక్కో డీసీఎంలో కేవలం 10 నుంచి 20 మంది మాత్రమే వచ్చారు. పలు మండలాల నుంచి సభకు చేరుకుంటున్న డీసీఎంలు ఖాళీగానే దర్శనమిచ్చాయి. పలు డీసీఎంలు మార్గమధ్యం నుంచే వెనుదిరిగాయి. సాయంత్రం 5 గంటలకు సభ ప్రారంభం కాగా కేవలం అరగంటలోనే జనం సభను వదిలివెళ్లిపోయారు. సభకు హాజరైన తీర్మాన్ మల్లన్న ప్రసంగాన్ని ప్రజలు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. సభకు ఆలస్యంగా వచ్చిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రసంగంలో సైతం పసలేకుండా పోయిందని పలువురు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న మాటలకు ప్రజల నుంచి కనీస స్పందన కరువైంది. ఎంతో ఆసక్తిగా వచ్చిన ఎంపీ కోమటిరెడ్డి సభలో జనాలు లేకపోవడంతో ప్రసంగానికి త్వరగా ముగించారు. 50 వేల మంది వస్తారనుకున్న సభకు 5 వేల మంది సైతం లేకుండా పోయారు.

# ఎమ్మెల్యే కిశోర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- తిరుమలగిరి మార్కెట్ వైస్ చైర్మన్ రాంరెడ్డి




నాగారం : వర్ధమానుకోటలో ప్రచారం చేస్తున్న తిరుమలగిరి మార్కెట్ వైస్ చైర్మన్ రాంరెడ్డి

నాగారం, నవంబర్ 9 : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో అమలు అవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సుల్తాన్, వేణు, మామిడి పద్మారావు, గుండు మల్లేశ్, అవులయ్య, సైదులు, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోత్కూరు : ఏనాడు ప్రజల బాగోగులు పట్టని కాంగ్రెస్‌ను నమ్మొద్దని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మున్సిపల్ కేంద్రంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పురుగుల వెంకన్న, బూత్ కన్వీనర్లు పురుగుల మల్లయ్య, అన్నందాసు సాగర్, గుంటి దేవా, కూసంపెల్లి నర్సయ్య, ఇక్కిరి నాగరాజు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని కోటమర్తి, కంచనపల్లి, డి.రేపాక, లక్ష్మీదేవికాల్వ, ధర్మారం, గట్టుసింగారం, మానాయికుంట తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సుంకరబోయిన అఖిల్, షేక్ జహీంగర్, కుకునూరి వెంకట్‌రెడ్డి, ఎల్లంల వీరస్వామి పాల్గొన్నారు.



మోత్కూరులో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు



అడ్డగూడూరు : కంచనపల్లిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మట్టి దీపాలనే వెలిగించాలి : మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్



మోత్కూరులో మున్సిపల్ సిబ్బందికి మట్టి దీపాలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

మోత్కూరు, నవంబర్ 9 : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి దీపాలను వెలిగించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ కోరారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపల్ సిబ్బందికి మట్టి దీపాలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ శ్రవణ్‌కుమార్, సిబ్బంది ఎడ్ల శ్రీకాంత్, కె.మత్స్యగిరి పాల్గొన్నారు.